తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
14 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 286
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## హుస్నాబాద్‌లో తాగునీటి కోసం రూ.5 కోట్లు

- గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తాం
- హుస్నాబాద్ పర్యటనలో మంత్రి పొన్నం వెల్లడి



2 లో

## నిజామాబాద్‌లో పోటీకి ఎమ్మెల్సీ కవిత దూరం?

- ఇటు ఛాయలకు కూడా రాని కెసిఆర్ తనయ
- అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసినా దక్కని ఫలితం
- నిజామాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిపై తేలని వ్యవహారం



6 లో

## ఆరూరి రమేశ్ ఇంటివద్ద హైడ్రామా

- రమేశ్ మీడియా సమావేశాన్ని అడ్డగింత
- పార్టీ మారవద్దంటూ ఎర్రబెల్లి, సారయ్యల వినతి
- బలవంతంగా ఆరూరిని కారులో ఎక్కించుకుని వెళ్లిన ఎర్రబెల్లి
- పెంబర్తి వద్ద ఎర్రబెల్లి కారును అడ్డుకున్న బిజెపి కార్యకర్తలు



2 లో

# దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో కాంగ్రెస్ విఫలం

**రానున్న రోజుల్లో అగ్రగామిగా నిలవనున్న భారత్**

- సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమ ఏర్పాటులో జాప్యం
- సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ శంకుస్థాపన




తరంగాలు-న్యూఢిల్లీ,

దేశ భవిష్యత్తు అవసరాలు, ప్రాధాన్యాలను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రధాని మోదీ విమర్శించారు. అందువల్లే దేశంలో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడంలో జాప్యం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. బుధవారం రూ.1.25 లక్షల కోట్లు విలువైన సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులోభాగంగా గుజరాత్‌లో రెండు, అస్సాంలో ఒకటి ఏర్పాటు కానున్నాయి. తొలిసారిగా 1960లో సెమీ కండక్టర్ల తయారీ కోసం భారత్ కలలు కన్నది. అప్పటినుంచి దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు వాటి ప్రాధాన్యాన్ని గుర్తించలేకపోయాయి. భవిష్యత్తు అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టలేకపోవడంతో ఈ రంగంలో భారత్ చాలా వెనకబడింది. కానీ, మా ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా సెమీకండక్టర్ల తయారీకి సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు మాత్రమే వీటిని తయారుచేస్తున్నాయి. 21వ శతాబ్దం సాంకేతికత ఆధారంగా పనిచేస్తుంది. ఎలక్ట్రానిక్ చిప్ లేని గ్యా÷-జడెట్స్‌ను ఊహించడం కష్టం. మేడిన్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా చిప్ ఎంతో దూరంలో లేదు. ఇతరులపై ఆధారపడకుండా భారత్ స్వయంసమృద్ధిగా ఎదగడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని ప్రధాని తెలిపారు. భాజపా అధికారంలోకి వచ్చాక.. రక్షణ, బీమా, టెలికాం రంగంలో ఎఫ్‌డీఐలను ఆకర్షించేందుకు సరళతరమైన విధివిధానాలు రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. ప్రస్తుతం మొబైల్ తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా నిలిచేందుకు ఇవి ఎంతో దోహదం చేశాయన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమల ద్వారా దేశ యువత అధికంగా లబ్ది పొందుతారని తెలిపారు. ఏఐ మిషన్‌లో భాగంగా సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ పనిచేస్తోందని, సాంకేతిక అభివృద్ధితోపాటు దాన్ని అమలుచేయడంపైనా కేంద్రం దృష్టి సారించిందన్నారు. 2029 కల్లా ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్లు తయారుచేస్తున్న తొలి ఐదు దేశాల్లో భారత్ ఉంటుందని కేంద్ర టెలికాం, ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. -మిగతా 2 లో

## ఇకనుంచి వాహన రిజిస్ట్రేషన్‌లలో టిజి

**-కేంద్ర ఉపరితల రవాణాశాఖ నోటిఫికేషన్ జారీ**



తరంగాలు-న్యూఢిల్లీ,

వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్ లపై తెలంగాణ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణలో ఏర్పాటైన ప్రభుత్వం పేరును మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించార. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని.. కొత్తగా -మిగతా 2 లో

## కెసిఆర్ అత్యాశకు కాళేశ్వరం బలి



- -అవినీతి అన్నారం,సుందిళ్లకు కూడా పాకింది
- -వెన్నముకలాంటి మేడిగడ్డ కుంగితే పన్నుతో పోలికా
- -సమస్యను చిన్నదిగా చేయడం దుర్మార్గం
- -కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

తరంగాలు-హైదరాబాద్,

ఒక పన్ను పాడైతే మిగతా అన్ని పళ్లు పీకేసుకుంటామా? ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారా? ముఖ్యమంత్రి భాషపై కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తప్పు అని తెలంగాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం అన్నారు. కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేదని పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. కానీ కేసిఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరానికి వెన్నెముకలాంటి మేడిగడ్డ -మిగతా 2 లో

## కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు

**-ఆదాయపుపన్ను శాఖ నోటీసులపై జోక్యం చేసుకోలేం**
**-హైకోర్టు స్పష్టీకరణ**

న్యూఢిల్లీ,: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఆదాయపు పన్ను వివాదంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆదాయపు పన్ను శాఖ నోటీసులపై స్టే ఇచ్చేందుకు నిరాకరిస్తూ అప్పీలేట్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును హైకోర్టు కూడా సమర్థించింది. ఇందులో తాము జోక్యం చేసుకోలేమంటూ హస్తం పార్టీ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. 2018-19 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఐటీ రిటర్నుల విషయంలో ఆదాయపు పన్ను విభాగం గతంలో కాంగ్రెస్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసింది. వీటికి పార్టీ నుంచి ఎలాంటి సమాధానం -మిగతా 2 లో

# సమాజం ఛీత్కరించినా కెసిఆర్‌కు బుద్దిరాలే



- అబద్దాలు, అభూత కల్పనలతోమభ్యపెట్టే యత్నం
- కరీంనగర్ సభలో కెసిఆర్ పచ్చి అబద్దాలు చెప్పారు
- కేంద్రం నిధులిస్తే పక్కదారి పట్టించిన ఘనుడు
- మండిపడ్డ బిజెపి ఎంపి బండి సంజయ్

తరంగాలు-కరీంనగర్,

కేసీఆర్ ను తెలంగాణ సమాజం ఛీత్కరించిన బుద్దిరాలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. పచ్చి అబద్దాలు, అభూతకల్పనలతో మళ్లీ ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్ కదనభేరి సభలోకేసీఆర్ మాట్లాడిన వ్యాఖ్యలకు సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కేంద్రం నిధులు ఇచ్చినా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మ్యాచింగ్ గ్రాంట్ ఎందుకు ఇవ్వలేదని బిజెపి ఎంపి బండి సంజయ్ ప్రశ్నించారు. కేంద్రం నిధులను కెసిఆర్ ఇతర కార్యక్రమాలకు మళ్లించారని, నిధుల మళ్లింపుపై గతంలో కేంద్రం లేఖలు రాసిందని, కేంద్రం రాసిన లేఖలకు అప్పటి ప్రభుత్వం ఎందుకు బదులివ్వలేదని బండి సంజయ్ నిలదీశారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని బిజెపి అని తెలియజేశారు. కేంద్రం మూడు సార్లు లేఖలు రాసినా కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని అడిగారు. కేంద్రం స్మార్ట్ సిటీ ఇస్తే తామే తెచ్చామని కెసిఆర్ అబద్దాలు -మిగతా 2 లో

# సమాజం ఛీత్కరించినా కెసిఆర్‌కు బుద్ధిరాలే

(మొదటి తరువాయి)

చెబుతున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే కరువయ్యారని... ఆ పార్టీలోని నేతలంతా ఇతర పార్టీలవైపు చూస్తున్నారని విమర్శించారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ నిజాయితీపరుడైతే రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూముల స్వాధీనంపై నోరెందుకు మెదపలేదని కేసీఆర్‌ను సంజయ్ ప్రశ్నించారు. కేసీఆరే పెద్ద అవినీతిపరుడంటూ సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాత అంశాలను తోడి సెంటిమెంట్ ను రెచ్చగొట్టేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారన్ని ÷రైయ్యారు. భద్రాచలంలోని 7 మండలాలను ఏపీలో విలీనానికి ఓకే చెప్పిందే కేసీఆర్ అంటూ సంజయ్ ఆరోపించారు. అప్టాల్ 7 మండలాలు పోతే పోనీ... తెలంగాణ వస్తుంది కదా అన్నదే కేసీఆర్



అని అన్నారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ నిధులు కేసీఆర్ ఇచ్చిండా?... కేంద్రం కదా మంజూరు చేసిందా అని సంజయ్ ప్రశ్నించారు. కేంద్రం స్మార్ట్ సిటీ కింద కేంద్రం రూ.196 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కింద అదనంగా రూ.196 కోట్లు ఆనాడు ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే తాను కేంద్రానికి ఫిర్యాదు చేశానని చెప్పారు.లక్ష ఓట్లతో లక్షణంగా ఓడిపోయిన చరిత్ర వినోద్ కుమార్ ది అని విమర్శించారు బండి సంజయ్. కేసీఆర్ ముఖాన్ని జనం ఛీత్కరించారు.. వినోద్ ముఖానికి ఓట్లు పడే పరిస్థితి లేదన్నారు. పార్లమెంట్ లో 106 సార్లు మాట్లాడి వినోద్ కుమార్ సాధించేదేమిటని ప్రశ్నించారు. కరీంనగర్ -వరంగల్, కరీంనగర్-జగిత్యాల, ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణకు నిధులెందుకు తీసుకురాలేదన్నారు. ఆ రోడ్ల విస్తరణ కోసం కేంద్రాన్ని ఒప్పించి దాదాపు రూ.5 వేల కోట్ల నిధులను తాను తీసుకొచ్చినని బండి తెలిపారు.

# హుస్నాబాద్‌లో తాగునీటి కోసం రూ.5 కోట్లు

తరంగాలు -సిద్దిపేట,

హుస్నాబాద్‌లో తాగునీటి కోసం రూ.5 కోట్లు కేటాయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందించాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. 90 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్తున్న ప్రభుత్వం తమది అని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులను అడిగి వారి సమస్యలను పొన్నం అడిగి తెలుసుకోవడం జరిగింది. తమకు కాంపౌండ్ వాల్ తో పాటు, త్రాగునీరు, వీధి దీపాలు సమస్యలను ఉన్నాయని మంత్రి దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనం పూర్తయినప్పటికీ కాలేజీ ఎందుకు అందులోకి షిఫ్ట్ చేయలేదని అడిగారు. రేపే కాలేజీని డిగ్రీ కాలేజీ నూతన భవనం లోకి షిఫ్ట్ చేయాలని అధికారులకు, ప్రిన్సిపల్ కి ఆదేశాలు జారీ చేశారు. నూతన భవనంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హుస్నాబాద్ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అనివేటి మండపం శంఖుస్థాపన చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయ ప్రాంగణంలో అనివేటి మండపం శంఖుస్థాపన శిలన్యాస భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని మంత్రి సందర్శించారు. విద్యార్థినులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్‌తో పాటు, వాటర్ ఫెసిలిటీ, స్ట్రీట్ లైట్స్ సమస్యలను మంత్రి దృష్టికి విద్యార్థినులు తీసుకెళ్లారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనం పూర్తయినప్పటికీ కాలేజీ ఎందుకు అందులోకి షిఫ్ట్ చేయలేదని ప్రశ్నించారు. అంతే కాకుండా రేపే కాలేజీని డిగ్రీ కాలేజీ నూతన భవనంలోకి షిఫ్ట్ చేయాలని అధికారులకు, ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. నూతన భవనంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మనుదీప్ చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆరూరి రమేశ్ ఇంటివద్ద హైడ్రామా

తరంగాలు- హన్మకొండ,

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. బిజేపీలో చేరేందుకు నిర్ణయించుకుని, ప్రెస్ మీట్ పెట్టిన ఆరూరిని బిఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్సీ సారయ్య తమ కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లిపోవడంతో ఆరూరి అనుచరులు నిశ్చేష్టులయ్యారు. ఆరూరి బిజేపీలో చేరతారని కొంతకాలంగా వార్తలు వెలువడుతున్నాయి. వీటిని నిజం చేస్తూ మంగళవారం ఆయన హైదరాబాద్ లో అమిత్ షాను కలుసుకుని, పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈమేరకు తాను పార్టీలో చేరుతున్న విషయాన్ని మీడియాకు చెప్పేందుకు బుధవారం ఉదయం విలేఖరులను ఆహ్వానించారు. మరికాసేపట్లో సమావేశం మొదలవుతుందనగా, బిఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి, సారయ్య రంగంలోకి దిగారు. పార్టీలోనే ఉండాలంటూ ఆరూరికి నచ్చజెప్పేం దుకు ప్రయత్నించారు. ఆరూరి ససేమిరా అనడంతో ఆయనను తమతోపాటు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో ఆరూరి అనుచరులు వారి కారుకు అడ్డంపడ్డారు. కొంతసేపు ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువైపులా పోటాపోటీ నినాదాలు కొనసాగాయి. చివరకు ఆరూరితో సహా ఎర్రబెల్లి, సారయ్య సంఘటన స్థలంనుంచి నిష్క్రమించారు. ఆరూరిని జనగామలో ఉన్న హరీశ్ రావు వద్దకు తీసుకువెళ్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఆరూరిని బుజ్జగించి పార్టీలోనే కొనసాగించే బాధ్యతను హరీశ్ రావు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జనగామ జిల్లా పెంబర్తి దగ్గర ఉద్రిక్తత నెలకొంది. ఆరూరి రమేష్ ను ఎర్రబెల్లి హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. కారులోంచి ఆరూరిని లాగేందుకు ప్రయత్నించారు. దీంతో బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఆరూరి రమేష్ చొక్కా చినిగిపోయింది. ఇరు పార్టీల కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డితో ఆరూరి రమేశ్ ఫోన్లో మాట్లాడారు. తనను ఎవరూ బలవంతంగా తీసుకెళ్లడు లేదని.. వ్యక్తిగత పనిమీద వెళుతున్న మాట్లాడి వస్తానని కిషన్ రెడ్డికి రమేశ్ సమాధానం ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి ఎర్రబెల్లి దయాకర్ వాహనం ఎక్కి రమేష్ వెళ్లిపోయారు. మంగళవారం హైదరాబాద్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసిన ఆరూరి..ఇవాళ పార్టీకీ రాజీనామా చేసేందుకు సిద్ధమై ప్రెస్ మీట్ పెట్టారు. ఈలోపు అక్కడికి చేరుకున్న ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి పార్టీలోని ఉండాలని నచ్చజెప్పేందుకు ప్రయత్నించడంతో డ్రామాకు తెరతీసారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఆరూరికి ఫోన్ చేసి పార్టీలోనే ఉండాలని కోరారు. మరోవైపు అక్కడ ఉన్న బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోటాపోటీగా నినాదాలు చేశారు. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి వర్ధన్నపేట ఎమ్మెల్యే గా గెలిచిన ఆరూరి రమేశ్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతిలో ఓడిపోయారు. ఉమ్మడి వరంగల్ రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన ఎస్సీ నేతగా రమేశ్‌కు గుర్తింపు ఉంది. ప్రస్తుతం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగానూ కొనసాగుతున్నారు. ఓటమి తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ బలహీనపడుతుండటంతో పార్టీ

# కెసిఆర్ అత్యాశకు కాళేశ్వరం బలి

(మొదటి తరువాయి)

అని అన్నారు. మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే ముఖ్యమని అన్నారు. వెన్నెముక విరిగిపోతే శరీరం ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందని పొంగులేటి అన్నారు. అపర మేధావి కేసీఆర్ సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎత్తిపోతల, తిప్పిపోతల అంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ వెన్నెముక అయిన మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7 పిల్లర్లు 3 ఫీట్ల మేరకు కుంగిపోయాయని అన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్డీఏ, కేంద్ర ప్రభుత్వ జల వనరుల నిపుణులు, మన ప్రభుత్వ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు, మేధావులు, రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్ట్ లు ఇలా ప్రజలు అందరూ ఏకరువు పెడుతున్నారని అన్నారు. ప్రజలు అత్యాశకు పోయారని ప్రజాతీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని, తనకు ఓటు వేసినంత కాలం ప్రజలు మంచివారు, వ్యతిరేకంగా ఓటు వేస్తే మాత్రం ప్రజలకు తెలివి లేదు మూర్ఖులు అన్నట్లుగా కేసిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును ఆమోది స్తున్నామని ఈరోజు వరకు కేసీఆర్ నోటినుండి వెలువడిందా? ప్రజా తీర్పును ప్రశ్నించేలా కేసీఆర్ మాట్లాడడం ఎంత వరకు సమంజసం అన్నారు.కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను కాపీ చేసి 400కు సిలిండర్ ఇస్తానంటే కూడా కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. మేడిగడ్డ తర్వాత అన్నారం సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని పొంగులేటి అన్నారు. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదని.. అన్నారం సుందిళ్ళకు కూడా పాకిందని అన్నారు. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారని కాళేశ్వరం కెసిఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం అని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ తర్వాత అన్నారం బ్యారేజీ, సుందిళ్ల ప్రాజెక్టుల పరిస్థితి కూడా చాలా ఆందోళనకరంగా ఉంది. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదు. ఆ జబ్బు అన్నారం సుందిళ్ళకు కూడా పాకింది. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారు. కాళేశ్వరం కేసీఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం' అని పొంగులేటి విమర్శించారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలు పాల్గొనకుండా పారిపోయిన పెద్దమనిషి 80వేల పుస్తకాలు చదివిన మేధావి కాళేశ్వరం రూపశిల్పి ఇప్పుడు టీవీల ముందుకు వచ్చి మాట్లాడుతారంట అని ఎద్దేవా చేశారు. భూమి ఆకాశం ఉన్నన్నిరోజులు బీఆర్ఎస్ ఉంటుందన్న కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. టీఆర్ఎస్ స్థానంలో కెసిఆర్ ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి పరిస్థితి ఏమైందో అందరికీ తెలుసని, దేశంలో గత్తెర లేప్త భూకంపం సృష్టిస్తా అని చెప్పిన వ్యక్తి దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో పోటీ చేయలేక చేతులెత్తేయగా, ఉన్న రాష్ట్రంలో ప్రజలు కెసిఆర్ కుర్చీ మడత పెట్టారని, రాబోయే రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కేసిఆర్ పాలనలో జరిగిన పాలనపరమైన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. కరువుకు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా సంబంధం ఉందా ? మా ప్రభుత్వం డిసెంబర్ 7వ తేదీన ఏర్పడిందని, అప్పటికే వర్షాకాలం సీజన్ ముగిసిందనే విషయాన్ని కేసిఆర్ గుర్తుంచుకోవాలని పొంగులేటి అన్నారు.

# ఇకనుంచి వాహన రిజిస్ట్రేషన్‌లలో టిజి




(మొదటి తరువాయి)

కొనుగోలు చేసిన వాహనాలకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగానే రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్‌ను టిఎస్ నుంచి 'టిజిగా మార్పుచేస్తూ కేంద్ర రవాణాశాఖ గెజిట్ నోటిఫికేషన్ మంగళవారం రాత్రి విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు సైతం ఇదే తరహాలో మార్పులు జరిగాయి. అప్పటివరకూ ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లను యథావిధిగా కొనసాగిస్తామని అప్పటి ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ నెంబర్ ప్లేట్స్ తోనే 30 లక్షల వాహనాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. వాహనదారులపై భారం పడకుండా రవాణాశాఖ ఆ విధంగా వ్యవహరించింది. తెలంగాణలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 10 వేల కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయి. ఇప్పటివరకూ టీఎస్ పేరిట రిజిస్ట్రేషన్ జరగగా.. ఇకనుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాల నెంబర్ ప్లేట్లపై 'టిజి'గా మార్చనున్నారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. వాహన రిజిస్ట్రేషన్లో టిఎస్ బదులు టిజి ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు

# కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు

(మొదటి తరువాయి)

దీంతో చర్యలు చేపట్టిన ఐటీ విభాగం.. పన్ను రికవరీ నిమిత్తం ఇటీవల పార్టీకి నోటీసులు జారీ చేసింది. ఆ మదింపు సంవత్సరానికి పార్టీ చెల్లించాల్సిన వాస్తవ పన్ను డిమాండ్ రూ.102 కోట్లు కాగా.. వడ్డీతో కలిపి అది రూ.135.6 కోట్లకు పెరిగింది. ఇందులో రూ.65.94 కోట్లను ఇటీవల ఐటీ అధికారులు రికవరీ చేసుకున్నారు. ఈక్రమంలోనే తమ అకౌంట్లపై ఐటీ విభాగం ఎలాంటి చర్యలు చేపట్టకుండా నోటీసులపై స్టే విధించాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేసింది. ఇందుకు ట్రైబ్యునల్ నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించింది. తమ బ్యాంకు ఖాతాలను అధికారులు స్తంభింపజేశారని న్యాయస్థానానికి తెలిపింది. తమకు ఊరట కల్పించాలని, లేకుంటే పార్టీ కుప్పకూలుతుందని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం కాంగ్రెస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. 'రికవరీ నోటీసులు చట్టబద్ధంగానే ఉన్నాయి. ఇందులో మేం జోక్యం చేసుకోవడానికి ఏమీ లేదు' అని కోర్టు స్పష్టం చేసింది. దీంతో పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది.

# దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో కాంగ్రెస్ విఫలం

(మొదటి తరువాయి)

గుజరాత్‌లోని ధోలేలో జరిగిన సెమీకండక్టర్ ఎ÷-లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 కల్లా తొలి దేశీయ చిప్ టాటా ఎలక్ట్రానిక్స్ ఎ÷-లాంట్ నుంచి ఉత్పత్తి అవుతుందని వెల్లడించారు. ఈ ప్లాంట్ ద్వారా 27 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు

# అద్దెలు చెల్లించలేక అంగన్‌వాడీల అవస్థలు

తరంగాలు-ఖమ్మం,:

అంగన్‌వాడీ కేంద్రాల అద్దె చెల్లింపులు ప్రహసనంగా మారింది. ప్రభుత్వం ప్రతినెలా అద్దె చెల్లింపు సొమ్మును టీచర్లకు చెల్లించడం లేదు. దీంతో టీచర్లు అద్దె చెల్లించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీసుకున్న భవనాలలో గదుల సంఖ్యను బట్టి ప్రభుత్వం అద్దెను చెల్లిస్తుంది. ప్రభుత్వం ఇచ్చే అరకొర అద్దెకు గ్రామాలలో ఎక్కడా భవనాలు దొరికే పరిస్థితి లేదు. దీంతో అంగన్‌వాడీ టీచర్లు సొంతంగా చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇచ్చే అద్దె గిట్టుబాటు కాక గృహ యజమానులు భవనాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. దీంతో కేంద్రాలను నిర్వహించాల్సిన బాధ్యత టీచర్లపై ఉండడంతో తమ సొంత సొమ్మును కొంత కలిపి యజమానులకు అద్దె రూపంలో చెల్లిస్తుండడం గమనార్హం. ఇదిలా ఉండగా సెప్టెంబర్ నుంచి ప్రభుత్వం అద్దె బిల్లులను చెల్లించడం లేదు. దీంతో యజమానులు భవనాలను ఖాళీ చేయాలని టీచర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీనిని తట్టుకోలేక కొంతమంది అంగన్‌వాడీ టీచర్లు అప్పు చేసి మరీ చెల్లిస్తున్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేసి తమ ఇబ్బందులను తొలిగించాలని, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణకు శాశ్వత భవనాలను నిర్మించాలని అంగన్‌వాడీ టీచర్లు కోరుతున్నారు. అద్దె భవనాలు కావడంతో అంగన్‌వాడీ కేంద్రాలు జిల్లాలో మౌలిక వసతులు లేక నిరుపయోగమవుతున్నాయి. సొంత భవనాలు లేక ఏళ్ల తరబడి అద్దె భవనాల్లోనే కాలం వెల్లదీస్తున్నాయి. సొంత భవనాలు గల అంగన్‌వాడీ కేంద్రాలు సైతం మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాయి. నిరుపయోగంగా పడి ఉన్న మరుగుదొడ్లు ఈ కేంద్రాలలో దర్శన మిస్తున్నాయి. సరైన ఆట స్థలాలు లేక చిన్నారులు ఆట, పాటలకు దూరమవుతున్నారు. ఇరుకు గదుల్లో కేంద్రాలను నిర్వహిస్తుండడం అసౌకర్యంగా మారింది.



# నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-జాడి ఈశ్వర్ నేతకానీ**



తరంగాలు/వెంకటాపురం : మంగళవారం నాడు జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో కార్పొరేషన్ లు విడుదల చేశారనీ అందులో నేతకాని కార్పొరేషన్ పెట్టకపోవడం బాధాకరమని ఏజెన్సీ నేతకాని సంఘం నాయకులు జాడి ఈశ్వర్ అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లో 18 నుండి 20 లక్షల జనాభా కలిగిన మా కులాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆలోచన చేయక పోవటం దుర్మార్గమని అన్నారు. ఇంకెంత కాలం మమ్మలని వెనకబాటుతనానికి గురి చేస్తారని , మాకు ప్రత్యేక నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేతకాని మహర్ సంక్షేమ సంఘం మరియు ఏజెన్సీ నేతకాని సంఘాల అధ్వర్యంలో నేతకాని సంఘల రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, జాడి ఈశ్వర్ నేతకాని అధ్యక్షతన, నేతకాని సంఘాలు ఐక్యంగా ఉండి, సమస్యలు పరిష్కరించుకోవాలి అని పిలుపునిస్తున్న నేతకాని సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు పిలుపుతో శనివారం నాడు హైదరాబాద్ వేదికగా అసెంబ్లీ గన్ పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ధర్నాకు నేతకాని కులస్థులు అందరూ రాజకీయాలకతీతంగా, సంగాలకతితంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

# కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలని చేరవచ్చు

**– డా.మునిర్ అహ్మద్ షరిఫ్**



తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి

ప్రతీ సంవత్సరం లాగే ఈసారి కూడా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని , పిల్లలకు పరీక్ష సమయంలో ప్యాడ్లు మరియు పరీక్ష సామాగ్రి అందజేయడం వారి ఉజ్వల భవిష్యత్తు కోసం వారు పరిక్షలు రాయడంలో ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా ముందుకు సాగలని కోరుకుంటూ డా.ఎ శరత్ ఐఎయస్ బ్రదర్స్ మరియు జనయేత్రీ ఫౌండేషన్‌లి వారు కలిసి సంయుక్తంగా బంగారి గడ్డ ప్రభుత్వ పాఠశాలలో, పరీక్ష రాయబోతున్న విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్ లు పెన్నులు ఐస్ మ్యాట్ లు అందించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వన్ టౌన్ ఎస్సై శ్రీను నాయక్ గారు పాల్గొని విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఏ విధమైన ఆందోళన చెందకూడదు ఎగ్జామ్స్ సెంటర్ కి అరగంట ముందే చేరుకొని ఉండాలని అన్నారు జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరిఫ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గవర్నమెంట్ స్కూల్స్ లో మా ఫౌండేషన్ తరుపున ప్యాడ్స్ పెన్నులు నోట్ బుక్స్ అందిస్తూ విద్యార్థులు ఎగ్జామ్స్ రాసి మంచి ఫలితాలు సాధించి చదువు చెప్పిన గురువులకు తల్లితండ్రులకూ మంచి పేరు తేవాలని కోరారు యస్ యస్ ఫౌండేషన్ కార్యదర్శి శశిధర్ ఆధ్వర్యంలో విద్యార్థులకి ప్యాడ్స్ పెన్నులు ఐస్ మ్యాట్ అందించారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు శ్రీలక్ష్మీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు కాట, వీర రాఘవులు, ఇందుమని, ఎల్లమ్మ, రజని, సుకుమారి, విజయలక్ష్మి, షమీం అఖ్తర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. బంగారిగడ్డ కౌన్సిలర్ ఫర్జానా మోయిాస్, కేరళీ స్కూల్ కరస్పాండెంట్ అహ్మద్ అమీర్అలి పోగుల సందిప్ యాదగిరి సాయి షాహీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్**

తరంగాలు /నర్సింహులపేట

మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చౌడావరపు శ్రీనివాస్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కి మండల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క్, ఆమోదించిన మంత్రి మండలికి సహకరించిన ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చౌడారపు విక్రమ్, మండల కార్యదర్శి ఉపేందర్, కోశాధికారి సోమేశ్వరరావు,మండల ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, ఉపేందర్, దేవయ్య,సంఘం తరపున ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఉచిత అన్న ప్రసాద వితరణ అద్భుతం

**-పాల్గొన్నఎమ్మెల్యే యశస్విని రెడ్డి**
**-ప్రాంతీయ చైర్మన్ రాపాక విజయ్ ని అభినంధించిన ముఖ్య అతిధులు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్తా**



తరంగాలు / పాలకుర్తి

మంగళవారం సాయంత్రం స్థానిక బృందవన్ గార్డెన్స్ లో జరిగిన లయన్స్ క్లబ్ వారి సుధా ప్రాంతీయ మహాసభ రాపాక విజయ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిధులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, విశిష్ట అతిధులుగా ఉమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, ప్రత్యేక అతిధులుగా పూర్వ మల్టీపుల్ చైర్మన్ జె. జగన్ మోహన్ రెడ్డి, అంతర్జాతీయ ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జిల్లా గవర్నర్ ఎన్.వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిత్య ఉచిత అల్పాహార పథకం బాగుందని, సేవా చెయ్యాలనే ఆలోచన పిల్లలో కల్పించాలని, లయన్స్ క్లబ్ కు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఝాన్ని రెడ్డి కూడ ఇలా వివిధ సంస్థల ద్వారా సేవా చేసే ఆలోచన తోనే రాజకీయాలలోకి వచ్చారని తెలిపారు. రీజియన్ చైర్మన్ రాపాక విజయ్ మాట్లాడుతూ తన పరిధిలో గల పది క్లబ్ లు ఉత్తమంగా రానిస్తున్నాయని, ముఖ్యంగా గత ఎనిమిది నెలల కాలంలో సుమారు 40 లక్షల రూపాయలు వివిధ క్లబ్ ల నుండి, దాతల నుండి సేవా కార్యక్రమాలు చేశామని, జనగామ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో ప్రతి నిత్యం సుమారు మూడు వందల మంది అవసరార్థులకు ఉచితంగా అల్పాహారం మీల్స్ ఆన్ వీల్స్ పేరు మీద అందిస్తున్నామని, తొమ్మిది బాడీ ఫ్రీజర్స్, 140 సిమెంట్ బెంచెస్, మెగా ఆరోగ్య శిభీరాలు, మధుమేహ శిభీరాలు, విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు తదితర వస్తువులు అందించామని, జిల్లాలోనే మంచి మెంబర్షిప్ పెంచుతూ అత్యుత్తమ స్థానం లో ఉన్నామని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ లయనిజం అభివృద్ధికి ముందుకు రావాలని సేవా ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని తెలిపారు. రీజియన్ సలహాదారు కే సి జాన్ బన్నీ, ఉప గవర్నర్ లు కుందురు వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ ఆర్య, పూర్వ గవర్నర్ లు కన్నా పరశురాములు, తమ్మెరా లక్ష్మీనరసింహ రావు, డాక్టర్ లవకుమార్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, జిల్లా కాబినెట్ వెంకట రమణ రెడ్డి, గోపాల్ రావు, గ్యాట్ నాయకులు సహచర రీజియన్ చైర్మన్లు, జోన్ చైర్మన్ లు రీజియన్ మీట్ కమిటీ నాయకులు ఏ.రాఘవ రావు, డాక్టర్ బుచ్చిరెడ్డి, రాపాక సుధాకర్, జైపాల్ రావు, అశోక్ కుమార్, నంగునూరి రవీందర్, పాలకుర్తి క్లబ్ అధ్యక్షులు సోమేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు మాచర్ల పుల్లయ్య, రీజియన్ కార్యదర్శి బజ్జూరి వేణుగోపాల్, గజ్జి సంతోష్, పోగు శ్రీనివాస్, ఇమ్మడి ప్రకాష్, రమేష్, ప్రసాద్, చిదురాల మహేందర్, వెంకటేశ్వర్లు, సోమేశ్వర్, కృపాకర్, వివిధ క్లబ్ ల బాధ్యులు, నాయకులు రాపాక సత్యనారాయణ, కుమారస్వామి, సంపత్, సోమన్న పాల్గొన్నారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు పై హర్షం

**-మారం శ్రీనివాస్ సామాజికవేత్త...**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**
**-సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ విప్ ఈరవత్రి అనిల్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలీలు..**




తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి: మిర్యలగూడ పద్మశాలీల సంక్షేమం, అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై పద్మశాలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సామాజికవేత్త మారం శ్రీనివాస్, పట్టణ పద్మశాలి అధ్యక్షులు జెల్లా రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి రామా రాంప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి, చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవి. పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృత్తి వెలువల ఉన్నారు. వారి సంక్షేమం అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకోవలసిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ వచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 40 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి, ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి ఇండ్లు, చిన్నచిన్న వ్యాపారాలు పెట్టుకోవడానికి సబ్సిడీ లోన్లు, పద్మశాలి చేనేత కుటుంబాలకు 500 యూనిట్ల సబ్సిడీ కరెంటు ఉచిత కల్పించాలని పద్మశాలి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలవాలని ఆశిస్తూ పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, సహకరించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,మాజీ విప్ ఈరవత్రి కుమార్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ మాజి ప్రధాన కార్యదర్శి జెల్లా బిక్షం, పట్టణ కోశాధికారి మసరం కృష్ణమూర్తి, తీరందాస్ విష్ణు, రావిరాల నాగేందర్, ముషం నరసింహ ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ కాలువ నిర్మాణపు పనులను ప్రారంభించిన ఎంపీపీ కందగట్ల కళావతి



తరంగాలు /సంగెం

మండలంలోని కుంటపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ 3.60.000నిధులతో సైడ్ కాలువ నిర్మాణ పనులను ఎంపీపీ కందకట్ల కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళావతి మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కందగట్ల నరహరి ,జున్న కోరుమల్ల పి ఏ సి ఎస్ డైరెక్టర్. మాజీ సర్పంచులుకావటి వెంకటయ్య , ఎలుగోయా లింగయ్య పంచాయతీ సెక్రటరీ ఎండీ వాజిత్ హమ్మద్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంతల ప్రతాప్ కాగితాల జగన్నాథ చారి జున్న రాజమల్లు దానం స్వామి జున్న దేవేందర్ జున్న రాజు జక్క దుడయ్య,చిర్ర మొగిలి చిర్ర సాంబరాజు చిర్ర అనాథ్ .చిర్ర సునీల్,పులిపాటి మధు,జుక్క చేరాలుచిర్ర ప్రకాష్ జున్న రమేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి

తరంగాలు/తొర్రూరు

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మాజీ సీఎం కేసీఆర్ ను కోరారు. బుధవారం హైదరాబాదులో మాజీ సీఎం కేసీఆర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తాను మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలని,బిఆర్ఎస్ తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శిగా బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా అహర్నిశలు కృషి చేసినట్టు తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు 2019లో తొర్రూరు జెడ్పిటిసి గా భారీ మెజార్టీతో విజయం సాధించి మహబూబాబాద్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ గా కొనసాగుతున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ కలిగిన పార్టీకి నాయకత్వానికి విధేయుడుగా ఉంటూ బాధ్యతగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. కావున రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ (ఎస్సీ) స్థానానికి పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు.



# ప్రభుత్వ పాఠశాలకు రూ.2లక్షల 50 వేల సామాగ్రి బహూకరణ

**– "బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ " వారి ఆధ్వర్యంలో అందజేత...**



తరంగాలు /సంగెం

మొంద్రాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పిస్తూ వారి సౌకర్యార్థం బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో దాదాపు రెండు లక్షల 50 వేల రూపాయలను వెచ్చించి డ్యూయల్ డెస్కు, హెచ్ పి స్కానర్ కమ్ జిరాక్స్ మిషన్ మరియు సైన్స్ ల్యాబ్ నిర్వహణ కోసం లాంగ్ టేబుల్ ను డొనేట్ చేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.విజయ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో బెస్ట్ ఆర్గనైజేషన్ కు చెందిన ప్రతినిధులు శ్రీనివాస్ , రమేష్ , వీరేశలింగం , భాగ్యలక్ష్మి , మరియు హరిత, పాల్గొన్నారు విద్యార్థులు,గ్రామస్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరిచేత బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రతినిధులందరికీ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ సంగెం మండలంలో అత్యధిక విద్యార్థినీ విద్యార్థులు ఉన్న మొంద్రాయి గ్రామ పాఠశాలకు తమ సంస్థ ద్వారా 8, 9, 10వ తరగతి విద్యార్థుల కోసం 34 విశాలమైన త్రీ సీటింగ్ కెపాసిటీ గల డ్యూయల్ డెస్క్ లను, సైన్స్ ప్రయోగాల కోసం లాంగ్ టేబుల్ ని స్కానర్ కమ్ జిరాక్స్ మిషన్ ను బహుకరించడం మాకు చాలా ఆనందం కలగజేస్తుందన్నారు. ముందు ముందు మా సంస్థ ద్వారా మిగతా క్లాస్ విద్యార్థులకు కూడా అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తామని తెలియజేశారు . విద్యార్థులు ఏ దురలవాట్లకు బానిసలు కాకుండా శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుని తిరిగి సమాజానికి తమ వంతుగా సేవలను అందించాలని కోరారు. తల్లిదండ్రుల మాటలను గౌరవిస్తూ సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వచ్చే సంవత్సరం దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినిల కోసం సైకిళ్లు కావాలని సంస్థ ప్రతినిధులను కోరగా వారు అంగీకరించి వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు అదేవిధంగా ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పద్మజ మేడమ్ కోరిక మేరకు ప్రైమరీ స్కూల్ కి కూడా మీకు ఏమేమి అవసరమో ఆ లిస్టు తయారుచేసి ఇవ్వండి మా బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ద్వారా మీకు తప్పకుండా మీరు కోరిన విధంగా విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడా కుమారస్వామి ,ఎంపీటీసీ రాణి మొగిలిగారు,మాజీ ఎస్ఎంసి చైర్మన్ మడుత కేశవులు, మాజీ వైస్ చైర్మన్ రేణుక , కార్యదర్శి అనిత, మొంద్రాయికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీ లెంకలపల్లి మొగిలి, మొంద్రాయి సేవా సమితికి చెందిన కక్కెర్ల వీరస్వామి, పరికి యాకయ్య, కందుకూరి ఈశ్వరాచారి, కారోబార్ రాజు, దామెరుప్పుల వీరభద్రయ్య మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు...




# ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే పిడి యాక్ట్ నమోదు

**-డి.ఎస్.పి రాజశేఖర్ రాజు...**
**-ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు...**
**-సీఐ నాగార్జున...**





తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:

ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ సీఐ నాగార్జున రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు.మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ఆదేశాల మేరకు మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి రౌడీ షీటర్ లకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కౌన్సిలింగ్ నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు .అదేవిధంగా వారిని మిర్యాలగూడ డి.ఎస్.పి కార్యాలయంలో డి.ఎస్పి ఎదుట హాజరు పరచగా డీఎస్పీ రౌడీ షీటర్ లను ఉద్దేశించి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రచారాలలో గాని, సమావేశాలలో గాని ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినట్లయితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ నిఘా ఉంటుందని పోలీసు వారు ఏ సమయంలోనైనా వారి నివాసంలో చెక్ చేస్తారని లేని పక్షంలో చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వింటర్ సైక్లింగ్ లో సిల్వర్ మెడల్ సాధించిన హెడ్ కానిస్టేబుల్



తరంగాల/హన్మకొండ ప్రతినిధి:

ఇటీవల కూనూర్ సైక్లింగ్ క్లబ్ కేరళ వారు నిర్వహించిన వింటర్ సైక్లింగ్ ఛాలెంజ్ కాంపిటీషన్ లో మడికొండ పోలీస్ స్టేషన్ నుండి హెడ్ కానిస్టేబుల్ జయరాజు పాల్గొన్నారు. ఈ కాంపిటీషన్ లో వింటర్ సైక్లింగ్ ఛాలెంజ్ 750 కిలోమీటర్లు పూర్తి చేసినందుకు జయరాజుకు కూనూర్ సైక్లింగ్ క్లబ్ కేరళ వారు సిల్వర్ మెడల్ పంపించడం జరిగింది. అట్టి మెడల్ ను మడికొండ పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్ఐ చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. ఈ సదర్భంగా జి.జయరాజ్ మాట్లాడుతూ... కూనూర్ సైక్లింగ్ క్లబ్ కేరళ వారు నిర్వహించిన సైక్లింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యం

**-కేంద్రములో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధి ...**
**-నన్ను ఆశీర్వదించినట్లే ఎంపీ అభ్యర్థి పోరీక బలరాం నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలి...**
**-2కోట్ల 34 లక్షల తో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సీతక్క**



తరంగాలు/ములుగు జిల్లా ప్రతినిధి: ములుగు నియోజక వర్గం లోని పెద్దాపూర్,గుర్రం పేట,బౌసింగ్ పల్లి, సుబ్బక్క పల్లి గ్రామాల్లో 2 కోట్ల 34 లక్షల తో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అమలు చేస్తున్నాం అని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ 10 లక్షలు, నిరుపేదలకు 5 లక్షల తో ఇందిరమ్మ ఇల్లు,మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇలా అన్ని గ్యారంటిలను అమలు చేస్తున్నాం అని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా తోడుగా ఉండాలని మంత్రి సీతక్కఅన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా,బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పరీక్షలంటే భయం వద్దు

**-ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రతినిధి ఎస్ రమేష్**

తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి:

మండలంలోని కూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రతినిధి ఎస్ రమేష్ పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయాన్ని వీడి ఎక్కువ మార్కులు ఎలా సాధించాలో వివరించారు. విద్యార్థులకు వచ్చిన పలు సందేహాలకు తగిన సమాధానాలు, సూచనలు చేశారు. విద్యార్థి దశలో అత్యంత ముఖ్యమైనదిగా భావించే పదవ తరగతిలో మంచి స్కోరు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, రవి, రాజేందర్ పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న పర్సు అందజేసిన హెడ్ కానిస్టేబుల్ జయరాజ్



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన ఆలేటి వసంత అను మహిళా మడికొండలోని తన బంధువుల వివాహానికి వచ్చి వెళుతున్న క్రమంలో మడికొండ సర్కిల్లో హడావుడిలో ఆటో కి వెళ్తున్న క్రమంలో పర్సు కింద పడి పోగా అది గమనించిన భోగి శ్రీకాంత్ అను వ్యక్తి వెంటనే మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ పర్సులోనే వివరాల ఆధారంగా సంబంధిత మహిళకు సమాచారం అందించి సిఐ,ఎస్ఐ ఆధ్వర్యంలో మహిళ కు పర్స్ అప్పజెప్పడం జరిగింది.పోగొట్టుకున్న పర్స్ ను మహిళకు అందించినందుకు సిఐ,ఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ కి, పోలీస్ సిబ్బందికి,భోగి శ్రీకాంత్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా బీఎస్పీ ఆధ్వర్యం లో పి. ఆర్. నాయక్ జన్మదిన వేడుకలు

-డోర్నకల్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త





తరంగాలు– మరిపెడ

మరిపెడ వెంకట్ తండా లో డోర్నకల్ నియోజక వర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి పార్వతి రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ నియోజక వర్గ మహిళ కన్వీనర్ జినక సువార్త హాజరు అయ్యి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతు సావిత్రి బాయి ఫూలే ఆశయాలను , అంబేద్కర్ గారి బాటలో, కన్షిరామ్ గారి కలల సాధనకు , బహుజన ఉద్యమ ఆది నాయకురాలు మాయావతి గారి స్ఫూర్తి తో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి దీవెనలతో డోర్నకల్ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఎక్కడ సమస్య ఉన్న ప్రజల కోసం స్పందించే నాయకురాలు పార్వతి రమేష్ నాయక్ అతి త్వరలో నియోజక వర్గం లో బూత్ కమిటీ లు వేసి ఆర్ఎస్పి నమూనా లో ఖట్టర్ కార్య కర్తల కు పెద్ద పీట వేసి పార్టీ ని బలోపేతం చేద్దాము అని పిలుపు ఇచ్చారు. దేశ ప్రగతి కి గ్రామాలు పట్టుకొమ్మలు ఎలానో అలా మన పార్టీ కి బూత్ కమిటీ లు అలా అని కాన్షిరం గారు ఈ దేశం లో రాజకీయ విప్లవాన్ని సృష్టించడం లో బూత్ కమిటీ ల యొక్క ప్రాధాన్యతను తెలియచేశారు. ఈ రోజు కాంగ్రెస్, బిజెపి బూత్ నాయకుల కార్య క్రమాలు చేస్తూ హాడావిడి చేస్తున్నాయి అని ఎద్దేవా చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మండల అద్యక్షులు జినక కృష్ణ మూర్తి హాజరు అయ్యారు త్వరలో బూత్ కమిటీ లు మండలం లో మార్పులు చేర్పులు చేస్తాము అని తెలియ చేసారు. అలాగే ఈ కార్యక్రమం లో మండల శాఖ నాయకులు ఉపాధ్యక్షులు బాసు నాయక్, కార్య దర్శి నితిన్ నాయక్ తండా పంచాయతి నాయకులు మోహన్ నాయక్, శ్రావన్ నాయక్,అచ్చుమ్మ నాయక్, జయంత్ నాయక్, కల్యాణి నాయక్, బబ్లూ నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన తిమ్మంపేట విద్యార్థులు.



తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి:

ఈనెల 12వ తేదీన జనగామ లోని ప్రిస్టన్ పాఠశాలలో జరిగిన జనగామ జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్స్ లో తిమ్మంపేట పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.జిల్లా స్థాయిలో జరిగిన ఎంపికలో తిమ్మంపేట పాఠశాలకు చెందిన 8 వ తరగతి బాలికలు లకావత్ దీపిక , మాచర్ల రిషిత, పెండ్లి నికిత, బుల్లె స్పందన, 7వ తరగతికి చెందిన భూక్య రాణి, తిమ్మంపేట పాఠశాల పూర్వ విద్యార్థిని పెండ్లి రోష్ని మంచి ప్రతిభను కనపరచి ,క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాష్ , వ్యాయామ ఉపాధ్యాయులు కొండ రవి తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండ లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో జరగనున్నాయి.ఈ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను లను జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మంద మల్లేష్,పాఠశాల శాశ్వత క్రీడాదాత చాడ ప్రవీణ్ రెడ్డి , గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో విజయం సాధించి జనగామ జిల్లాకు, తిమ్మంపేట పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం




తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనూరులో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలియజేశారు.పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ సంవత్సరం 10వ తరగతి రాయబోయే 77 మంది విద్యార్థులకు ఈ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా 100శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ఎక్కువమంది విద్యార్థులు 10 జిపిఎ సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎస్ రాజేందర్ పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు 15వేల రూపాయల విలువగల ఎగ్జామినేషన్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ బాబు, చంద్రమోహన్, రవి, ప్రభాకర్, గిరిజ, స్వరూపరాణి, విజయశ్రీ ,కరుణశ్రీ, సిరాజ్, యాదగిరి, ఉమా, శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓడించి ఇంటికి పంపిన తప్పుడు ఆరోపణలు సరైంది కాదు

- ఇకనైనా బుద్ధి తెచ్చుకో , సక్రమ మార్గాన్ని నడుచుకో.




తరంగాలు –తొర్రూర్

అధికారం కోల్పోయిన ఓడిపోయిన విషయాన్ని మరిచిపోయి అధికారంలో ఉన్నట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ విమర్శించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపుకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు . పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధిపై అవగాహన లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనటం ఆయన అవగాహన రాయిక్యానికి నిదర్శనమని అన్నారు. ఓడిపోయిన మత్తు దిగలేదని అధికారంలో ఉన్నానని అహంకారంతో మాట్లాడటం విడుదూరంగా ఉందని అన్నారు. సాగునీటి విడుదలపై టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు సరికాదని వ్యవసాయానికి చివరి ఆయకట్టు వరకు రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు అందిస్తుందని తాగునీటి అవసరాలకు ప్రాతినిధ్యం ఇవ్వడంతో పాటు వ్యవసాయ రంగానికి ,ఆరుతడి పంటలకు నీటిని అందించడం జరుగుతుందన్నారు రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అసత్య ప్రచారాలు, అవాస్తవ ఆరోపణలు ప్రజాభిమానాన్ని పొందలేరని తెలిపారు. నియోజకవర్గ రైతాంగాన్ని వారు పడుతున్న సమస్యలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారు అని పేర్కొన్నారు . ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనాయకులు మేరుగు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్

-పరకాల సిఐ రవి రాజా
-విద్యార్థుల మొదటి మెట్టు పదవ తరగతి పరీక్షలు ప్రిన్సిపల్ గర్ల్స్ హై స్కూల్ పరకాల
-నిరంతరం విద్యార్థుల పక్షాన కొట్లాడే ఎస్ఎఫ్ఐ మీకు తోడుంటుంది.




తరంగాలు /పరకాల:

బుధవారం రోజున పరకాల పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో గత నెలలో నిర్వహించినటువంటి ఎస్ఎఫ్ఐ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ విజేతలను బహూకరించే అభినందన సభను పరకాల పట్టణ కమిటీ నిర్వహింన జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన పరకాల పట్టణ సిఐ రవి రాజా మొదటి స్థానంలో నిలిచిన శారద హైస్కూల్ విద్యార్థి లక్ష్మీ రాజు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎస్ ఆర్ డి జి హై స్కూల్ విద్యార్థి డి సిరి లకు సీఐ అలాగే గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ఎఫ్ఐ షీల్డ్ మరియు రైటింగ్ బహుకరించారు. అలాగే సిఐ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం 10వ తరగతి చదివే విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను అలాగే తమలోని టాలెంట్ను వెలికితీయడానికే ఈ పరీక్ష యొక్క ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగానే పరకాల మండలంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం సంతోషకరమని నేటి ఇంటర్నెట్ ప్రపంచీకరణ యుగంలో యువత విద్యార్థులు సెల్ ఫోన్స్ పట్ల వాటి వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని కేవలం తమ యొక్క అవసరాలు రీత్యా అత్యవసరాల రీత్యా మాత్రమే సెల్ ఫోన్స్ ని వాడాలని కోరారు. అలాగే డ్రగ్స్ మద్యపానానికి దూరంగా ఉంటూ తమ తల్లిదండ్రుల అలాగే వారి లక్ష్యాల వైపు ముందుకు సాగాలని టాలెంట్ టెస్ట్ నిర్వహించినటువంటి ఎస్ఎఫ్ఐకి అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం తమ లక్ష్యాల కోసం పరిగెడుతూ సమాజ అవగాహన లోపించకూడదన్నారు ఇట్లాంటి సందర్భాలలో విద్యార్థి సంఘాలు విద్యార్థులకు టాలెంట్ లిస్టు కార్యక్రమాలు అలాగే మహనీయుల జయంతి వర్ధంతి వారోత్సవాలు నిర్వహించడం సంతోషకరమని అభినందించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, కాకతీయ యూనివర్సిటీ జస్వంత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, మండల కార్యదర్శి ప్రేమ్, పరకాల పట్టణం అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ అలాగే పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు వరం

- తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటారు.....
-కాంగ్రెస్ పార్టీ పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి



తరంగాలు /పరకాల:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలలో భాగంగా నేడు ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారంటీ పథకాల ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఇంటి నిర్మాణం కొరకు స్థలం ఉన్నవారికి ఐదు లక్షల ఆర్థిక సాయంతో పాటు స్థలం లేని వారికి, స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించే ఇందిరమ్మ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభించిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజున పరకాల నియోజకవర్గం లోని పరకాల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి ఇండ్లు లేక, ఇల్లు కట్టుకునే స్తోమత లేక నిరుపేదలు నానా అవస్థలు పడుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీలో ఒకటి అయినా ఇందిరమ్మ ఇండ్లు పేరిట పేదలకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందించే ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి సాయం చేసే రీతిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన ప్రకారం ఎలాంటి పైరవీలకు తావివ్వకుండా నేరుగా గ్రామసభల ద్వారానే నిర్వర్తించి అర్హులైన వారిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయంతో పేదలకు ఇల్లు కట్టుకోలేని స్తోమత లేక చాలామంది అనేక అవస్థలు పడుతున్నారని వారికి ఇల్లు కట్టించుకుని ఉద్దేశంతో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, ఇట్టి పథకాన్ని లాంచనంగా సోమవారం ప్రకటించి అమలు చేసిన విషయం తెలిసిందేనని, తద్వారా ఈ పథకాన్ని విడతల వారిగా కూడా దీన్ని అర్హులైన పేద ప్రజలకు అందించే క్రమంలో ఇండ్లు మంజూరు ప్రభుత్వం చేస్తుందని, అంతేగాక ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి పేదల కష్టాలన్నీ తీరుతున్నాయని ఒక్కొక్క పథకం అమలు అవుతుందని డ్వాక్రా మహిళలు కూడా పావలా వడ్డీకే రుణాలు, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే పథకాన్ని కూడా ప్రారంభించడం జరిగిందని అతి త్వరలోనే మహిళలకు నెలకు 2500 చొప్పున కూడా త్వరలోనే అమలు చేస్తుందని ఇన్ని మంచి సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలకు న్యాయం చేస్తుందని అందువల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కేవలం మూడు నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత పేద ప్రజలకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, మరియు అంతేగాక పరకాల నియోజకవర్గం లో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి కోసం బాసటగా నిలుస్తారని వీరి సారధ్యంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అంతేగాక మేనిఫెస్టో లేని ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందించే అవకాశం ఉందని ఇది ప్రజలకు న్యాయం చేసి వారి పేదోడి కష్టాలను తీర్చి ప్రభుత్వం మా కాంగ్రెస్ పార్టీ,ప్రజా ప్రభుత్వమని ఈ సందర్భంగా బొమ్మ కంటి చంద్రమౌళి అన్నారు.

# ముదిరాజ్ ల పక్షాన కృతజ్ఞతలు..



తరంగాలు /నడికుడ:

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ లను గుర్తించి అండగా ఉంటూ,ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని స్వాగతిస్తున్నామని ఇందుకుగాను రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి సహకరించిన రాజకీయ ప్రముఖులకు ముదిరాజ్ లా పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని రాష్ట్ర ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా)అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, మెపా సభ్యులు తాళ్ళ రవి ముదిరాజ్ అన్నారు. వారు మాట్లాడుతూ ముదిరాజ్ కార్పొరేషన్ కు ముందుకు వెళుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, రిజర్వేషన్ అంశం కూడా పరిష్కరించాలని ఎన్నికల హామీలో కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని, బిసి–డి నుండి బీసీ–ఏకి మార్చాలని ముదిరాజ్ ల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను ఆదుకొని అండదండగా నిలవాలని, భవిష్యత్తు తరాల పిల్లల, యువతకు భరోసాగా ఉండాలని, తెలంగాణలో బీసీ జనాభాలో అత్యధిక జనాభా ముదిరాజ్ లే ఉన్నారని ముదిరాజ్ ల సమస్యలు ఎక్కువ మొత్తంలో ఉన్నాయి, కావున ప్రభుత్వం వాటిని పరిష్కరించి తగిన న్యాయం చేయాలని కోరుతున్నాము.

ఎడిటర్: రధం నాగరాజా · జాతీయ దిన పత్రిక · తరంగాలు · RNI. TELTEL / 2022 / 83463 · Tharangalu Daily News Paper · ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# నిజామాబాద్‌లో పోటీకి ఎమ్మెల్సీ కవిత దూరం?



తరంగాలు–నిజామాబాద్,
పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్, బిజెపిలు పోటాపోటీగా అభ్యర్థులను ప్రకటించారు. బిఆర్ఎస్ మాత్రం మెల్లగా ప్రకటిస్తోంది. ఈ రెండు పార్టీలకు అధిష్టానం ఢిల్లీలో ఉండడంతో కాస్త ఆలస్యం అవుతోంది. కానీ కెసిఆర్ తన అబ్యర్థులను ప్రకటించడంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు. అసెంబ్లీకి మాత్రం ఏకంగా అభ్యర్థులను ప్రకటించిన జోరు..పార్లమెంట్ ఎన్నికల్లో కానరావడం లేదు. ఆచితూచి ప్రకటిస్తున్నారు. కొందరైతే వద్దు మొర్రో అంటున్నారు. ఈ క్రమంలో నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ కవిత పోటీ చేయదనే సంకేతాలు వెలువడుతున్నాయి.ఆమె స్థానంలో ఎవరు నిలబడతారన్నది కూడా సమాధానం లేదు. నిజామబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరన్నది సస్పెన్స్‌గానే ఉంది. మొత్తంగా కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత పార్లమెంటు ఎన్నికల బరిలో ఉండటం లేదని స్పష్టమయింది. నిజామాబాద్ నుంచి 2014లో గెలిచిన కవిత.. 2019లో ఓడిపోయారు. ఈసారి అక్కడే పోటీ చేసేందుకు గతంలో సన్నాహాలు చేశారు. కానీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఒక్కసారిగా వెనుకడుగు వేశారని అర్థం అవుతోంది. ఇప్పుడు పోటీచేస్తే ఓటమి ఖాయమని ఆమె భావిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపిల నుంచి పోటీ తట్టుకోవడం కష్టమనే వాదనలు ఉన్నాయి. అందుకే ఆమె ఎక్కడా పోటీ గురించి మాట్లాడటం లేదు. అంతే కాదు నిజామాబాద్ బీఆర్ఎస్ వ్యవహారాలు కూడా చూసుకోవడంలేదు. పూర్తిగా తన తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతంపైనే దృష్టి పెట్టారు. తాను చేసే కార్యక్రమాలు పూర్తిగా జాగృతి పేరు మీదనే నిర్వహిస్తున్నారు. లోక్‌సభ సన్నాహాక సమావేశాల్లో కూడా కవిత ఎక్కడా కనిపించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడితో కాలక్షేపం చేస్తున్నారు. అందుకే లోక్ సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ అధినేత నిర్వహించిన కీలక సమావేశాల్లో సైతం ఆమె కనిపించలేదు. కవిత పార్లమెంటు ఎన్నికల్లో నిలబడాలంటే ఆమె సొంత నియోజకవర్గంగా చెప్పుకునే నిజామాబాద్ నుండే బరిలో దిగుతారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ఆమె ఉమ్మడి నిజామాబాద్ లోనే ఎక్కువగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కానీ అక్కడ 9 అసెంబ్లీ సెగ్మెంట్లకు గానూ కేవలం రెండు స్థానాల్లో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. 2018 ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలవగా, యల్లారెడ్డిలో కాంగ్రెస్ గెలిచింది. అనంతరం ఆ ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా గులాబీ గూటికి చేరారు. కానీ ఈసారి కేవలం రెండు స్థానాలకే బీఆర్ఎస్ పరిమితం అయింది. 2018 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవని బీజేపీ 3 సీట్లు, కాంగ్రెస్ 4 సీట్లు గెలుచుకుంది. అంతేకాదు కామారెడ్డిలో సీఎం అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిలు సైతం బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించడంతో స్థానిక ఓటర్లలో బీజేపీపై విశ్వాసం పెరిగిందన్న అభిప్రాయం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి ఆ ప్రభావం పార్లమెంటు ఎన్నికల్లోనూ ఉంటుంది. దీంతో ఉమ్మడి నిజామాబాద్ వ్యాప్తంగా పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ఉండే ఛాన్స్ ఉంది. ఈ సమీకరణాలన్నీ అంచనా వేసుకున్న తర్వాత పోటీకి దూరంగా ఉన్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనతో కేసీఆర్ టీఆర్ఎస్ ని బీఆర్ఎస్ గా మార్చారు. ఆ సమయంలో కేసీఆర్‌కు జాతీయ రాజకీయాల్లో కవితే కీలకంగా వ్యవహరించారు. జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ కు ప్రచారం వచ్చేలా చేయడం లో కవితే కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ జాగృతిని భారత జాగృతిగా మార్చారు. మరోవైపు కవిత బీఆర్ఎస్ తరపున కాకుండా.. తెలంగాణ జాగృతి తరపున రాజకీయ కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న జిఓ 3ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. తాజాగా అసెంబ్లీలో పూలే విగ్రహం కోసం బీసీ సంఘాలతో కూడా జాగృతి తరపునే సమావేశం నిర్వహించారు. లోక్ సభ ఎన్నికలు వస్తున్నందున అక్కడ నిలబడ బోయే అభ్యర్థి కోసం కూడా కసరత్తు చేయడం లేదు. దీంతో రాజకీయం విషయంలో కవిత తన సొంత బాటను ఎంచుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు స్వరాష్ట్రంలో ఓటమి చవిచూడటంతో కారు పార్టీ డీలా పడింది. ఈ క్రమంలో జాతీయ రాజకీయాల సంగతి పక్కన పెట్టినట్టే కనిపిస్తోంది. తెలంగాణలో అనుకూల ఫలితం వచ్చి ఉంటే కవిత ఎంపీగా పోటీ చేసేవారు. కేసీఆర్ నేషనల్ పాలిటిక్స్‌లో బిజీగా ఉండేవారు.. కవిత కూడా రాష్ట్ర రాజకీయాల్లో కనిపించేవారు. తాజా పరిణామాల్లో ఇప్పుడు మెదక్ నుంచి పోటీ చేయించడానికి కూడా కేసీఆర్ సిద్ధంగా లేరని అంటున్నారు. ఓటమి భయంతో కేసీఆర్ కూతుర్ని నిజామాబాద్‌లో పోటీ చేయించడం లేదని, దమ్ముంటే పోటీ చేయించాలని రేవంత్ రెడ్డి భద్రాచలంలో సవాల్ విసిరారు. బీఆర్ఎస్ – బీజేపీ మధ్య లోపాయికారిక ఒప్పందం ఉందని అధికార కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. లిక్కర్ స్కామ్ లో కవితని అరెస్ట్ చేయకపోవడానికి కూడా కారణం అదేనంటూ బలంగా వాదిస్తున్నాయి. ఇక అందులో భాగంగానే నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కి మేలు చేకూర్చడానికి కవితని పోటీలో ఉంచడం లేదని అంటున్నారు. ఓ డమ్మీ క్యాండిడేట్ ని నిలబెట్టి, బీజేపీకి రహస్య మద్దతు ఇస్తారనే టాక్ నడుస్తోంని, దీన్ని రేవంత్ రెడ్డి హైలెట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# జ్యూడిషియల్ విచారణతో కెసిఆర్ పరేషాన్

-ఏం మాట్లాడాలో తెలియడం లేదు
-మూడు పిల్లర్లు కుంగితే డ్యామ్ ఉంటుందా
-మిషన్ భగీరథ ఓ ఫెయిల్యూర్ స్టోరీ
-కెసిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



తరంగాలు –హైదరాబాద్,): కాళేశ్వరం, యాదాద్రి పవర్ ప్రాజెక్టుపై పవర్ కొనుగోలుపై జ్యూడిషరీ ఎంక్వయిరీ వేయడంతో కేసీఆర్ పరేషాన్లో పడ్డారని కాంగ్రెస్ ఎమెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మూడు పిల్లర్లు దెబ్బతింటే అయిపోయిందా అని కేసీఆర్ అంటుండు అని.. గుండె పోయిన తర్వాత మనిషి బతుకుతాడా ? అని ప్రశ్నించారు. సభకు రాకుండా టీవీ ముందుకు వస్తా అంటుండు. నిన్ను ఎవరైనా అవుతున్నారా? బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లడుతుండో ఆయనకే తెలియాలని ఎమెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఖరీఫ్ సాగు నీరు అందకపోవడానికి కేసీఆరే కారణమని అన్నారు. కరువుకు కేసీఆరే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ ఫెయిల్యూర్ ప్రాజెక్టని అన్నారు. కమిషన్ల కక్కుర్తితోనే మిషన్ భగీరథ ప్రాజెక్టు తీసుకొచ్చారని ఆరోపించారు. ఆ సలహా ఇచ్చిన అధికారిని ఉరి తీయాలని తాను సభలోనే చెప్పానన్నారు. పంటలు తడి ఆరకుండా చూడాలన్నారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ప్రభుత్వమైన ఏర్పడిన 100 రోజుల్లో హామీలను అమలు చేసిన సందర్భం లేదు. బీఆర్ఎస్ 10 ఏళ్లల్లో చెయ్యలేనివి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో చేసి చూపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీ కూడా కనుమరుగవుతుందు. భాష గురించి కేసీఆరే మాట్లాడాలి. బీఆర్ఎస్ నేతలకు ఇన్ని రోజులు కేసీఆర్ మాట్లాడితే వినసొంపుగా ఉంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే సీసం పోసినట్లు ఉందా? మా పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఢిల్లీ లో ఉంది. సమావేశాలకు వెల్లాల్సిన అవసరం మాకు ఉంటుంది. మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ ఎందుకు వస్తున్నారుని జీవన్ రెడ్డి నిలదీశారు.

# సంతాపం ప్రకటించిన పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీ పాల్ రెడ్డి



తరంగాలు/ పరకాల, నాగారం:
నడికూడ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి లో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ మారపెల్లి రమేష్ బాబు తండ్రి మారపెళ్ళి అంకుస్ ఇటీవల అనారోగ్య కారణాల చేత మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి రమేష్ బాబు కుటుంబాన్ని పరామర్శించి అంకుస్ చిత్రపటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ తెలియజేశారు. అనంతరం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎ ఉపాధ్యాయులకైనా ఆపద వచ్చిన పిఆర్టియు సంఘం ముందుంటుందని, తన బాధ్యతను నిర్వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, పి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి, నల్లబెల్లి మండల శాఖ మండల శాఖ అధ్యక్షుడు లక్కిరెడ్డి మహేందర్ రెడ్డి, నడికుడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పిఆర్టియు మాజీ ప్రధాన కార్యదర్శి జాలీ రాఘవరెడ్డి, పి ఆర్ టి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మంత్రి లింగమూర్తి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి, రవికుమార్ పాల్గొన్నారు.

# మరో రెండు సీట్లకు కెసిఆర్ అభ్యర్థుల ప్రకటన

-చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం
-వరంగల్ స్థానంలో కడియం తనయ డాక్టర్ కావ్యకు ఛాన్స్
-పార్టీ ముఖ్యనేతలతో చర్చించి నిర్ణం తీసుకున్న అధినేత



తరంగాలు/హైదరాబాద్,: వచే ్చ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మరో రెండు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్యను, చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్లను ప్రకటించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలకు అనుగుణంగా కేసీఆర్ అభ్యర్థులను ఎంపిక చేశారు. తొలి జాబితాలో బీఆర్ఎస్ పార్టీ నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఇప్పటికే ఖరారుచేశారు. లోక్‌సభ ఎన్నికల కార్యాచరణపై భారాస అధినేత కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. వరంగల్ నియోజకవర్గ పరిధిలోని నేతలతో బుధవారం సమావేశమయ్యారు. ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి తదితర నేతలు సమావేశానికి హజరయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణతో పాటు అభ్యర్థిత్వంపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను మాజీ మంత్రులు దయాకర్‌రావు, సారయ్య.. కేసీఆర్ నివాసానికి తీసుకొచ్చారు. అభ్యర్థి ఎంపికను కేసీఆర్ నిర్ణయానికే నేతలు వదిలిపెట్టినట్లు తెలుస్తోంది. అందరితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటానని అధినేత వారితో చెప్పినట్లు సమాచారం. వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు ఆరూరి రమేశ్ విముఖత చూపినట్లు తెలుస్తోంది. అభ్యర్థి ఎవరైనా గెలిపించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనవసర నిర్ణయాలతో భవిష్యత్ పాడు చేసుకోవద్దని రమేశ్‌కు కేసీఆర్ సూచించినట్లు సమాచారం. అవకాశమిస్తే మరోసారి పోటీ చేస్తానని ఎంపీ పసునూరి దయాకర్ వెల్లడించారు. మరోవైపు పొత్తులకు సంబంధించి కేసీఆర్‌తో బీఎస్పీ నేతలు సమావేశమయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎంపీ రాంజీ గౌతమ్ భేటీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు, సీట్ల సర్దుబాటుపై నేతలు చర్చిస్తున్నారు. మాయావతి రాయబారిగా చర్చల్లో రాంజీగౌతమ్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు




తరంగాలు–తాడ్వాయి
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా ములుగు జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప హాజరయ్యారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత కల్వకుంట్ల కవిత కు దక్కుతుందన్నారు. విదేశాల్లో జాగృతి అనుబంధ శాఖలు ఏర్పాటు చేసి తెలంగాణా ఉద్యమ ఆవశ్యకతను, బతుకమ్మ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసారన్నారు. మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్న కవితక్కకు ములుగు జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి జాగృతి నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘంలోకి ఇద్దరు కొత్త కమిషనర్లు

– డాక్టర్ రాజేష్ కుమార్ గుప్తా, ప్రియాన్ష్ శర్మల నియామకం
-కేంద్ర నిర్ణయానికి రాష్ట్రపతి ముర్ము ఆమోదముద్ర

తరంగాలు–న్యూఢిల్లీ,): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఖాళీగా ఉన్న స్థానాల్లో ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ప్రభుత్వం నియమించింది. వీరి నియామకానికి సంబంధించి బుధవారం నాడు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ రాజేష్ కుమార్ గుప్తా (రిటైర్డ్ ఐఏఎస్), ప్రియాన్ష్ శర్మ (రిటైర్డ్ ఐఏఎస్) లను నూతన ఎన్నికల కమిషనర్లుగా నియమించింది.కేంద్ర ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్ల నియామక చట్టం 2023 ప్రకారం.. ఉన్నతస్థాయి కమిటీ ఇద్దరు కమిషనర్లను నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీలో సభ్యులుగా భారత ప్రధాన మంత్రి, లోక్‌సభ విపక్ష నేత, కేంద్ర హోంమంత్రి సభ్యులుగా ఉంటారు. బుధవారం అంటే మార్చి 13వ తేదీ నుంచే ఈ కమిషనర్ల నియామకం అమల్లోకి వస్తుంది. వీరి నియామకానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్రవేశారు. కాగా, కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ సహా మరో ఇద్దరు కమిషనర్లు ఉంటారు. వీరిలో ఒక కమిషనర్ గతంలోనే రాజీనామా చేయగా.. ఇటీవల అరుణ్ గోయెల్ సైతం తన కమిషనర్ పదవికి రాజీనామా చేశారు. దాంతో ఎన్నికల సంఘంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ మాత్రమే ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల సంఘం ఖాళీ అవడంతో.. కొత్తగా ఇద్దరు కమిషనర్లను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# విశ్వరూపం చూపించిన శ్రేయస్ అయ్యర్.!

ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీ -2024 లో భాగంగా జరుగుతున్నముంబై విదర్భ ఫైనల్ మ్యాచ్ ?లో విధ్వంసక ఇన్నింగ్స్ ?తో అందరి ఫోకస్ తన పై పడేలా చేశాడు టీమిండియా స్టార్ బ్యాట్స్మెన్ శ్రేయస్ అయ్యర్. గత కొన్ని రోజులుగా అనవసర వివాదంతో ఈయన వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇంగ్లండ్ ?తో జరిగిన టెస్టులో ఘోరమైన ఫామ్? లో ఉన్న ఈయనను పూర్తి సిరీస్ ?కు సెలక్ట్ చేయలేదు బీసీసీఐ. ఈ దెబ్బతో సిరీస్ మధ్యలోనే బెంగళూరులో ఉన్న ఎన్?సీఏకు అతడు తిరిగి వెళ్ళాడు. ఆ సమయంలో అతడు నేషనల్ డ్యూటీలో లేకపోవడంతో రంజీ ట్రోఫీలో ఆడమని శ్రేయస్ అయ్యర్ కి బీసీసీఐ సూచించింది. కాకపోతే శ్రేయస్ గాయం సాకుగా చెప్పి ఎన్?ఏసీ లోనే ఉండిపోయాడు. ఈ కారణం చేత అతడి కాంట్రాక్ట్ ?ను బోర్డు రద్దు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉండగా.., తాజాగా మెరుపు ఇన్నింగ్స్ ?తో అందరి దృష్టిని ఆకర్షించాడు అయ్యర్. ప్రస్తుతం విదర్భ టీంతో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్ తొలి ఇన్నింగ్స్ ?లో కేవలం 7 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ బాట పట్టాడు. దీంతో మళ్లీ అతని పై పెద్ద ఎత్తున తీవ్ర విమర్శలు వచ్చాయి. కాకపోతే రెండో ఇన్నింగ్స్?లో మాత్రం కేవలం 111 బంతుల్లోనే 95 పరుగులు చేసి తన బ్యాట్ పవర్ ఏంటో చూపించాడు. ఈ ఇనింగ్స్ లో అతడు చేసిన పరుగుల్లో దాదాపు 60 శాతం కేవలం బౌండరీలు, సిక్సుల ద్వారానే అతని ఆట ఏంటో అర్థం అవుతుంది. ఇందులో 10 ఫోర్లు, 3 సిక్సులను కొట్టాడు.ఈ మ్యాచ్ లో శ్రేయస్ అయ్యర్ తో పాటు ముషీర్ ఖాన్ (136), ముంబై కెప్టెన్ అజింక్యా రహానె (73), షామ్స్ ములానీ (50 లి) లతో



రాణించడంతో ముంబై రెండో ఇన్నింగ్స్? లో 418 పరుగుల భారీ స్కోరును అందుకుంది. దింతో ఫైనల్? లో గెలవాలంటే విదర్భ టీంకి 537 పరుగుల టార్గెట్ వచ్చింది. ఇక ప్రస్తుతం ఉన్న మ్యాచ్ పరిస్థితి చూస్తే మాత్రం ముంబై విజయం సునాయాసంగానే కనపడుతోంది. ఈ దెబ్బకు సెన్సేషనల్ నాక్ ఆడిన అయ్యర్ ?ను సోషల్ మీడియాలో నెటిజన్స్ పొగడ్తలతో మెచ్చుకుంటున్నారు.

# స్పోర్ట్స్

## టీ20 కెప్టెన్సీ నుంచి కమిన్స్ ఔట్! ఆసీస్ సంచలన నిర్ణయం..



ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. జూన్ 1 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్ఠాత్మక 20 వరల్డ్ కప్ కోసం కొత్త కెప్టెన్‌ని ఎంపిక చేస్తుందని తెలుస్తోంది. గతంలో కెప్టెన్‌గా ఉన్న ప్యాట్ కమిన్స్‌ను సారథ్య బాధ్యతల నుంచి తప్పించనుందని వస్తున్నాయి. సారథ్య బాధ్యతలను డేరింగ్ అండ్ డ్యాషింగ్ బ్యాటర్ మిచెల్ మార్ష్‌కు కట్టబెట్టనున్నట్లు ప్రచారం సాగుతోంది. తాజాగా ఆస్ట్రేలియన్ క్రికెట్ జట్టు కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. రాబోయే 20 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ నాయకత్వం వహిస్తాడని అభిప్రాయపడ్డారు. దీంతో త్వరలోనే ఆస్ట్రేలియా టీ20 జట్టు కెప్టెన్ మారడం దాదాపు ఖాయం. పాట్ కమిన్స్ నాయకత్వంలో ఆస్ట్రేలియా వన్డే ప్రపంచకప్, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. ఈ నేపథ్యంలో టీ20 జట్టు కెప్టెన్సీ నుంచి కమిన్స్‌ను తప్పించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

అయితే 2023 వన్డే ప్రపంచకప్ ముగిసిన తర్వాత పాట్ కమిన్స్ గైర్హాజరీలో జట్టుకు నాయకత్వం వహించిన మిచెల్ మార్ష్ జట్టును అద్భుతంగా నడిపించాడు. మార్ష్ నాయకత్వంలో దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా 3-0 తేడాతో కైవసం చేసుకోగా, న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. ఈ రెండు సిరీస్ విజయాలతో మిచెల్ మార్ష్ తన నాయకత్వ లక్షణాలను చాటుకున్నాడు. దీంతో త్వరలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా జట్టుకు సారథ్యం వహించే దిశగా దూసుకుపోతున్నాడు. అందుకే జూన్ 1 నుంచి ప్రారంభం కానున్న క్రికెట్ పోరులో ఆసీస్ జట్టు కెప్టెన్ గా మిచెల్ మార్ష్ కనిపించినా ఆశ్చర్యపోనవసరం లేదు.

# 8 మంది బ్యాట్స్‌మెన్, 7గురు ఆల్‌రౌండర్లు, 10 మంది బౌలర్లు
# బెంగళూరులో ఇంపాక్ట్ ప్లేయర్స్ లిస్టు విడుదల



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్-17 కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 25 మంది సభ్యులతో కూడిన జట్టుతో వరుసలో ఉంది. ఈ జట్టులో 8 మంది బ్యాట్స్‌మెన్, 7గురు ఆల్‌రౌండర్లు, 10 మంది బౌలర్లు ఉన్నారు. వీరిలో ఆర్‌సీబీకి ఇంపాక్ట్ ప్లేయర్ ఎవరు అని అడగడం సహజం. అయితే ఇక్కడ గమనించాల్సిన ప్రధాన అంశం ఏమిటంటే.. ఆర్సీబీ జట్టులో 7 మంది ఆల్ రౌండర్లు ఉన్నారు. కాబట్టి, ఇక్కడ బ్యాటర్లకు బదులుగా, బౌలర్లు, ఇంపాక్ట్ ప్లేయర్లు ఆడబోతున్నారు.జట్టులోని టాప్-4 బ్యాట్స్‌మెన్స్‌లో రజత్ పాటిదార్ కనిపించడం ఖాయం. అందువల్ల, అతనికి బదులుగా ఒక బౌలర్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా రంగంలోకి దిగే అవకాశం ఎక్కువగా ఉంది.ఇక్కడ ఇంపాక్ట్ ప్లేయర్‌లుగా మహిపాల్ లోమ్రార్, అనుజ్ రావత్, ఆకాష్ దీప్, యశ్ దయాల్, కర్ణ్ శర్మలను ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఎందుకంటే గత సీజన్‌లోనూ చాలా మ్యాచ్‌లలో అనుజ్ రావత్, కర్ణ్ శర్మలను ఇంపాక్ట్ ప్లేయర్‌లుగా ఉంచింది. అంటే, బ్యాటర్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా రావాలంటే, అనుజ్ రావత్ లేదా మహిపాల్ లోమ్రార్‌ను ఉపయోగించవచ్చు. అలాగే, మీరు ఇంపాక్ట్ ప్లేయర్‌గా బౌలర్‌ను ఉపయోగించాలనుకుంటే, ఆకాష్ దీప్, యశ్ దయాల్ లేదా కర్ణ్ శర్మకు అవకాశం ఇవ్వవచ్చు. ఇక్కడ గమనించాల్సిన ప్రధాన విషయం ఏమిటంటే, ఒక విదేశీ ఆటగాడిని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించాలంటే, ప్లేయింగ్ ఎలెవెన్‌లో ముగ్గురు లేదా అంతకంటే తక్కువ విదేశీ ఆటగాళ్లను అనుమతించాలి.

అయితే, గత సీజన్‌లో ఆర్‌సీబీ అలాంటి దుస్సాహసానికి పాల్పడదు. కాబట్టి ఈసారి కూడా నలుగురు విదేశీ ఆటగాళ్లతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫీల్డింగ్ చేయనుంది. భారత ఆటగాళ్లను ఇంపాక్ట్ ప్లేయర్‌లుగా ఉపయోగించుకుంటారని కూడా చెప్పవచ్చు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు: ఫాఫ్ డు ప్లెసిస్, గ్లెన్ మాక్స్‌వెల్, విరాట్ కోహ్లి, రజత్ పటీదార్, అనుజ్ రావత్, దినేష్ కార్తీక్, సుయాష్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లొమ్రోర్, కర్ణ్ శర్మ, మనోజ్ భాండాగే, మయాంక్ దాగర్, విజయ్‌కుమార్ వైషాక్, ఆకాశ్ దీప్, మోహమ్ దీప్ , మహ్మద్ సిరాజ్, రీస్ టోప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, కామెరాన్ గ్రీన్, అల్జారీ జోసెఫ్, యష్ దయాల్, టామ్ కరణ్, లక్కీ ఫెర్గూసన్, స్వప్నిల్ సింగ్, సౌరవ్ చౌహాన్.

## ఆర్‌సీబీ ప్లేయర్ ఎలీస్ పెర్రీ చరిత్ర



ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ప్లేయర్ ఎలీస్ పెర్రీ చరిత్ర సృష్టించారు. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో అత్యుత్తమ బౌలింగ్ గణంకాలు నమోదు చేశారు. డబ్ల్యూపీఎల్ 2024లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పెర్రీ.. తన కోటా 4 ఓవర్లలో కేవలం 15 పరుగులు మాత్రమే ఇచ్చి 6 వికెట్లు పడగొట్టారు. డబ్ల్యూపీఎల్‌లో ఇప్పటివరకు ఆరు వికెట్స్ ఏ బౌలర్ పడగొట్టలేదు. ఇప్పటివరకు డబ్ల్యూపీఎల్‌లో అత్యుత్తమ బౌలింగ్ గణంకాల రికార్డు ఢిల్లీ క్యాపిటల్స్ ఆల్‌రౌండర్ మరిజన్నె కాప్ పేరిట ఉండేది. కాప్ 15 పరుగులు ఇచ్చి 5 వికెట్స్ పడగొట్టారు. మంగళవారం రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌తో కాప్ రికార్డును ఎలీస్ పెర్రీ బ్రేక్ చేసింది. పెర్రీ సాధించిన 6 వికెట్లు కూడా బౌల్డ్‌లు, ఎల్బీ రూపంలో వచ్చినివే. శోభన ఆశ, తారా గాబ్రియెల్లా నోరిస్, కిమ్ గార్త్ కూడా 5 వికెట్స్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో బెంగళూరు 7 వికెట్ల తేడాతో ముంబైపై విజయం సాధించింది. ముంబై నిర్దేశించిన 114 పరుగుల లక్ష్యాన్ని ఆర్‌సీబీ 15 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి మాత్రమే కాదు 115 పరుగులు చేసింది. ఎలీస్ పెర్రీ (40 నాటౌట్), రీచా ఘోష్ (36 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. అంతకుముందు ఎలీస్ పెర్రీ (6/15) ధాటికి ముంబై 19 ఓవర్లలో 113 పరుగులకే ఆలౌట్ అయింది. సంజీవన్ సంజన (30), మాథ్యూస్ (26) రాణించారు. ఈ విజయంతో లీగ్‌లో తొలిసారి ప్లేఆఫ్ బెర్తును ఆర్‌సీబీ దక్కించుకుంది.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్
## వ్యక్తిగత కారణాల వల్ల హ్యారీ బ్రూక్ దూరం



మరో 10 రోజుల్లో ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభం కానుంది. అయితే ఈలోపే ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు మినీ వేలంలో రూ. 4 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ వ్యక్తిగత కారణాల వల్ల ఈ సీజన్ మొత్తానికి దూరమవుతున్నాడు. ఇప్పటికే ఈ విషయాన్ని ఢిల్లీ ఫ్రాంచైజీకి వెల్లడించాడు. అటు స్వదేశంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్ట్ సిరీస్‌కి కూడా చివరి నిమిషంలో వ్యక్తిగత కారణాల వల్ల హ్యారీ బ్రూక్ దూరమైన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. గతేడాది సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు హ్యారీ బ్రూక్. 2023లో ఈ ఇంగ్లాండ్ యువ ప్లేయర్ పెర్ఫార్మన్స్‌లను అంచనా వేసుకుని.. గతేడాది వేలంలో ఏకంగా రూ. 13.23 కోట్లు ఇచ్చి కొనుగోలు చేసింది సన్‌రైజర్స్ జట్టు. అయితే హైదరాబాద్ ఫ్రాంచైజీ నమ్మకాన్ని పూర్తిగా వొమ్ము చేశాడు హ్యారీ బ్రూక్. మొత్తం 11 మ్యాచ్‌లు ఆడిన బ్రూక్ ఒక సెంచరీతో కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో ఐపీఎల్ 2024 వేలానికి ముందు ఆరెంజ్ ఆర్మీ అతడ్ని విడిచిపెట్టింది. ఈ క్రమంలోనే ఢిల్లీ క్యాపిటల్స్ హ్యారీ బ్రూక్‌ను రూ. 4 కోట్లు పెట్టి వేలంలో సొంతం చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా యువ ప్లేయర్ జెక్ ఫ్రాసేర్ మెక్‌గుర్క్.. హ్యారీ బ్రూక్‌ను రీప్లేస్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, ఈ ఏడాది ఐపీఎల్ ద్వారా ఢిల్లీ కెప్టెన్ రిషబ్ పంత్ రీ-ఎంట్రీ ఇస్తున్నాడు.

# రూ.200 కోసం రుమాలీ రోటీలు కాల్చేవాడిని



టీమిండియా స్టార్ బౌలర్, హైదరాబాదీ పేసర్ మహమ్మద్ సిరాజ్ పుట్టిన రోజు ఇవాళ (మార్చి 13). ఈ సందర్భంగా పలువురు క్రికెటర్లు, అభిమానులు, నెటిజన్లు సిరాజ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బీసీసీఐ కూడా హైదరాబాదీ పేసర్ కు స్పెషల్ విషెస్ తెలిపింది. అలాగే సిరాజ్ కు సంబంధించిన ఒక స్పెషల్ వీడియోను షేర్ చేసింది. ఇందులో కారు డ్రైవ్ చేస్తూ కనిపించిన సిరాజ్ జీవితంలో తాను పడ్డ కష్టాల గురించి చెబుతూ ఎమోషనల్ అయ్యాడు. 'నా కుటుంబ సభ్యులు చదువుకోవాలని పట్టుబట్టారు. అయితే మేం అద్దె ఇంట్లో నివాసముండే వాళ్లం. ఇంట్లో మా నాన్న మాత్రమే సంపాదిస్తున్న వ్యక్తి. కాబట్టి ఆయనకు తోడుగా నేను పనికి వెళ్ళేవాడిని. ఒక క్యాటరింగ్ లో చేరాను. అక్కడ రుమాలీ రోటీలు కాల్చేవాడిని. ఈ ప్రయత్నంలో చాలా సార్లు నా చేతులు కాలిపోయాయి. రోజుకు రూ. 200 వస్తే 150 రూపాయలు ఇంట్లో ఇచ్చేవాడిని. మిగతా 50 రూపాయలు నా దగ్గరే ఉంచుకునేవాడిని' అని ఎమోషనల్ అయ్యాడు సిరాజ్. మహ్మద్ సిరాజ్ గురించి బీసీసీఐ షేర్ చేసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. సిరాజ్ జీవితం చాలా స్ఫూర్తిదాయకమంటూ పలువురు ప్రశంసిస్తున్నారు .అలాగే అతనికి పుట్టిన రోజు శుభాకాంక్షలు కూడా తెలుపుతున్నారు. రాబోయే రోజుల్లో భారత క్రికెట్ జట్టుకు గొప్ప విజయాలు అందించాలంటూ సిరాజ్ కుబర్త్ డే విషెస్ చెబుతున్నారు. మహ్మద్ సిరాజ్ ప్రస్తుతం భారత క్రికెట్ జట్టు ప్రధాన ఫాస్ట్ బౌలర్లలో ఒకడు. అతను బీసీసీఐ 'ఏ' గ్రేడ్ ప్లేయర్ కూడా. ఇప్పటివరకు భారత్ తరఫున 27 టెస్టులు, 41 వన్డేలు, 10 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. భారత్ కు ఎన్నో విజయాలు అందించాడు.

# కోహ్లీ ఫ్యాన్స్‌లో కల్లోలం రేపుతుంది



అమ్మ చేతి వంట, విరాట్ కోహ్లీ కవర్ డ్రైవ్ మర్చిపోగలమా? అది ఎప్పటికీ ఎన్నటికీ సాధ్యపడే విషయం కాదు. కానీ ఇప్పుడు మర్చిపోమంటోందా దీజజ ? కొత్త ఆవకాయలా, హైదరాబాద్ బిర్యానీలా ఘాటుఘాటుగా సాగే కోహ్లీ బ్యాటింగ్ సొగసు చూడతరమా? కోహ్లీ లేకుంటే.. ఉప్పు లేని పప్పులా, కారం లేని కూరలా, మిర్చి లేని మిరపకాయ బజ్జీలా టీమిండియా మారిపోదా? రాబోయే టీ-20 వాల్డ్ కప్‌లో కోహ్లీ ఆడడం లేదా. పొట్టి ఫార్మాట్‌కు ఈ గట్టి బ్యాట్స్‌మన్ దూరం కానున్నాడా? ఈ వార్తలే ఇప్పుడు క్రికెట్ ఫ్యాన్స్‌ను కలవర పరుస్తున్నాయి. కోహ్లీ ఫ్యాన్స్‌లో కల్లోలం రేపుతున్నాయి.జూన్‌లో మొదలయ్యే టీ-20 ప్రపంచ కప్‌లో భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఆడడం లేదు. యువ క్రికెటర్ల కోసం వైదొలుగుతున్నాడు.. ఇవీ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న . బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ కూడా విరాట్‌తో మాట్లాడినట్లు కథనాలు వచ్చాయి. అయితే, ఐపీఎల్-2024 సీజన్‌లో విరాట్ కోహ్లీ ప్రదర్శన ఆధారంగా అతడి భవితవ్యం తేలనుందనే వార్తలూ వస్తున్నాయి. ఈ క్రమంలో ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ స్టువర్ట్ బ్రాడ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. విరాట్ లేకపోతే వరల్డ్ కప్ టోర్నీకి క్రేజ్ తగ్గడం ఖాయమన్నాడు. వెస్టిండీస్ - అమెరికా వేదికగా పొట్టి కప్ సంబరం జూన్ నుంచి ప్రారంభం కానుంది. సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు నిజం కాకూడదు. అభిమానుల కోణంలో చూస్తే.. ఈ వరల్డ్ కప్‌ను ఐసీసీ అమెరికాలో నిర్వహించడానికి చాలా కారణాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా భారత్ - పాకిస్తాన్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అందరి దృష్టిని ఆకర్షించే టాప్ ప్లేయర్ విరాట్ కోహ్లీ తప్పకుండా పొట్టి కప్ కోసం ఎంపిక అవుతాడు అంటూ ఇంగ్లడ్ ప్లేయర్ బ్రాడ్ పోస్టు చేశాడు.విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాలతో ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడలేదు. ఇటీవలే అనుష్క శర్మ రెండో బిడ్డకు జన్మించిన సంగతి తెలిసిందే. చాలా రోజుల విరామం తర్వాత విరాట్ ఐపీఎల్ 2024 సీజన్ కోసం సిద్ధమవుతున్నాడు. టీ-20 ప్రపంచకప్ జట్టును ప్రకటించడానికి మే ఒకటో తేదీ...చివరి రోజు. అప్పటిదాకా ఈ విషయంపై స్పష్టత వచ్చేలా కనిపించడం లేదు. మే ఒకటి వరకు కోహ్లీ అభిమానులకు ఉత్కంఠ తప్పదంటున్నాయి క్రికెట్ వర్గాలు. అటు విరాట్ ఫ్యాన్స్ అయితే.. టీమిండియా అత్యుత్తమ ప్లేయర్‌ను టీ20 ప్రపంచకప్ జట్టులోకి తీసుకోకపోతే.. బీసీసీఐ ఆఫీస్ తగలబెట్టేస్తామని ఫ్యాన్స్ అంటున్నారు. మరి ఈ వార్తలపై బీసీసీఐ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# లాల్ సలాం ఫెయిల్యూర్‌కు అదే కారణమా

21 రోజుల షూట్ మిస్సయ్యిందన్న ఐశ్వర్య అగ్ర కథానాయకుడు రజనీకాంత్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'లాల్ సలాం' ఆయన కుమార్తె ఐశ్వర్య రజనీకాంత్ దీనికి దర్శకత్వం వహించారు. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో విజయాన్ని సాధించలేదు. తాజాగా దీనిపై ఐశ్వర్య ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించారు. 21 రోజుల షూటింగ్ ఫుటేజ్ పోయిందని దాని ప్రభావం సినిమా ఫలితంపై పడిందన్నారు. 'సినిమాలోని ప్రధాన భాగానికి సంబంధించిన షూటింగ్ ఫుటేజ్ మిస్సయింది. దాదాపు 21 రోజుల ఫుటేజ్ అది. పూర్తి బాధ్యతారాహిత్యం కారణంగానే ఇలా జరిగింది. క్రికెట్‌కు సంబంధించిన సన్నివేశాలను 20 కెమెరాలతో నిజమైన మ్యాచ్‌లా షూట్ చేశాం. మా దురదృష్టం కొద్దీ పోగొట్టుకున్నాం. మాకు ఏం చేయాలో అర్థంకాలేదు. అప్పటికే విష్ణు, నాన్న(రజనీకాంత్)తో సహా అందరూ గెటప్‌లు మార్చుకున్నారు. అందుకే రీ షూట్ చేయలేకపోయాం. చివరికి మిగిలి ఉన్న దానితో సినిమాను ఎడిట్ చేశాం' అని చెప్పారు. ఇక ఈ 'లాల్ సలాం'పై వచ్చిన విమర్శల గురించి మాట్లాడుతూ.. 'వ్యక్తిగతంగా సినిమా విషయంలో సంతృప్తి చెందాను. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కించాం. అందుకే మలుపులు ఎక్కువ లేవు. కథంతా సూటిగా, సింపుల్‌గా ఉంటుంది. నేను విమర్శలను, ప్రశంసలను సమానంగా తీసుకుంటాను. నన్ను నేను మెరుగుపరుచుకోవడానికి ఈ చిత్రం సాయపడింది' అన్నారు. ఇటీవల కూడా ఐశ్వర్య ఈ సినిమా ఫెయిల్యూర్‌పై మాట్లాడుతూ.. రజనీకాంత్ పాత్ర కోసం మొదటరాసుకున్న స్క్రిప్ట్‌లో మార్పులు చేశామన్నారు. ఆయన కోసం సినిమాకు వచ్చేవారు నిరాశకు గురికాకూడదని ఆ పాత్రలో మార్పులు చేసి మొదటి నుంచి ఉండేలా స్క్రిప్ట్ ఎడిట్ చేసినట్లు తెలిపారు. దాని వల్ల ప్రేక్షకులు గందరగోళానికి గురైనట్లు చెప్పారు.






# ప్రేమలు సినిమా చూసి ఆనందించా: మహేశ్ బాబు

రీసెంట్‌గా విడుదలై.. బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోన్న చిన్న సినిమా 'ప్రేమలు' పై సోషల్ మీడియా వేదికగా సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రశంసల వర్షం కురిపించారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమా చూస్తూ హాయిగా నవ్వుకున్నట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. ఫిబ్రవరి 9న విడుదలైన మలయాళ చిత్రం 'ప్రేమలు' అక్కడ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ఈ మూవీకి మంచి ప్రశంసలు దక్కాయి. మంచి కామెడీ, లవ్ అనే అంశాలతో 'ప్రేమలు' సినిమా స్టోరీ లైన్, దాన్ని తెరకెక్కించిన విధానాన్ని ప్రేక్షకులు అద్భుతమని మెచ్చుకున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు పాన్ ఇండియా డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి తనయుడు ఎస్.ఎస్.కార్తికేయ అందించారు. మార్చి 8న విడుదలైన ఈ మూవీ తెలుగు వెర్షన్‌కు.. విడుదలైనప్పటి నుండి చాలా మంచి స్పందన వస్తోంది. సినిమా చూసిన ప్రముఖులెందరో ఈ సినిమాను కొనియాడుతున్నారు. తాజాగా ఈ చిత్రాన్ని చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు.. సోషల్ మీడియా వేదికగా సినిమాను, సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించిన కార్తికేయను అభినందించారు. తెలుగు ప్రేక్షకులకు 'ప్రేమలు' చిత్రాన్ని అందించిన కార్తికేయకు ధన్యవాదాలు. బాగా ఎంజాయ్ చేశాను. చివరిగా నేను ఏ సినిమా చూసి ఇలా ఎంజాయ్ చేశానో గుర్తు లేదు. ఫ్యామిలీ మొత్తానికి ఈ సినిమా బాగా నచ్చింది. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ అద్భుతమైన నటనను కనబరిచారు. టీమ్ మొత్తానికి నా అభినందనలు అని సూపర్ స్టార్ మహేష్ బాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్‌కు లైక్స్, కామెంట్స్‌కి అయితే లెక్కే లేదు. ఒక మంచి సినిమాను ప్రమోట్ చేయడానికి, ఒక మంచి సినిమాను ప్రేక్షకులకు చేరవేయడానికి మహేష్ బాబు ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపించారంటూ.. అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

# రామాయణంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్

నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ ప్రొడ్యూసర్లతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో రాముడిగా స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ కనిపించనున్నారని టాక్ వినిపిస్తోంది. తాజాగా ఈ విషయంపై 'రామాయణ్' సీరియల్‌లో రాముడిగా నటించిన అరుణ్ గోవిల్ మాట్లాడారు. 'రణ్‌బీర్ గొప్ప నటుడు. తన యాక్టింగ్‌కు ఎన్నో అవార్డులు వచ్చాయి. చాలా కష్టపడి పనిచేస్తాడు. సంస్కారవంతుడు. నైతిక విలువలు కలిగిన వ్యక్తి. భారతీయ సంస్కృతిని గౌరవిస్తాడు. తన పాత్రకు వందశాతం న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాడు. రాముడిగా కూడా ఉత్తమంగా నటిస్తాడని నా అభిప్రాయం' అని చెప్పారు. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన ఏప్రిల్‌లో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి సందర్భంగా సినిమాపై అప్‌డేట్ ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీని వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌ల కోసం నితేశ్ తివారీ టీమ్ ఆస్కార్ విన్నింగ్ కంపెనీ డీఎన్ఈజీతో సంప్రదింపులు జరిపిందట. ఈ చిత్రం కోసం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని వినియోగించాలని చిత్రబృందం యోచిస్తోందని అందుకే లుక్ టెస్ట్ కోసం కూడా త్రీడీ టెక్నాలజీని ఉపయోగించారని ప్రచారం సాగుతోంది.





# షరతులు వర్తిస్తాయి.. సెన్సార్ పూర్తి

చైతన్య రావ్, భూమి శెట్టి జంటగా నటించిన సినిమా 'షరతులు వర్తిస్తాయి' తాజాగా ఈ సినిమాకు సెన్సార్ ప్రశంసలు దక్కాయి. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై శ్రీలత - నాగార్జున సామల, శారదా - శ్రీష్ కుమార్ గుండా, విజయ - డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. ఈ నెల 15న గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కాబోతోంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ సినిమాకు సెన్సార్ సభ్యులు క్లీన్ యు సర్టిఫికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా మానవీయ విలువలు ఉన్న ఒక మంచి సినిమా రూపొందించారంటూ దర్శకుడు కుమారస్వామికి సెన్సార్ సభ్యులు ప్రశంసలు అందజేశారు. ఈ చిత్ర దర్శకుడు కుమారస్వామి కూడా సెన్సార్ బోర్డ్ సభ్యుడు అనే విషయం తెలియకుండానే బోర్డ్ మెంబర్స్ సినిమాను చూశారు. తర్వాత తమ సభ్యుడే ఇంత గొప్ప సినిమా తీయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమాపై సెన్సార్ బృందం స్పందిస్తూ.. తెలంగాణ సినిమా అనగానే కొన్నాళ్లుగా కనిపిస్తోన్న విపరీతమైన మద్యం సన్నివేశాలు, నిర్లక్ష్యపు ధోరణులకు భిన్నంగా 'షరతులు వర్తిస్తాయి'లో ఒక గొప్ప మానవీయ విలువలు చూపించారు. మానవ సంబంధాలతో నిండి ఉన్న ఇలాంటి సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని, తెలంగాణ నేపథ్యంలోనే కనిపించినా.. ఒక యూనిక్ కంటెంట్ ఈ చిత్రంలో ఉందని పేర్కొన్నారు. కాగా, ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'పన్నెండు గుంజలా పెళ్లి పందిరి' అనే పాట ప్రస్తుతం తెలంగాణలోని అన్ని పెళ్లి వేడుకల్లోనూ వినిపిస్తోంది. ఇప్పుడు సెన్సార్ బోర్డ్ నుంచి ప్రశంసలు దక్కడం సినిమా విజయం పట్ల మరింత నమ్మకాన్ని పెంచిందని ఈ సందర్భంగా నిర్మాత చెప్పుకొచ్చారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com